తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
18 జనవరి 2025

పేజీలు : 08




## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆన్ లైన్ సెంటర్‌ను సందర్శించిన డిఆర్డిఓ కౌసల్య దేవి

**చెన్నారావుపేట, జనవరి 17 (జనం సాక్షి):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆన్ లైన్ సెంటర్ ను వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి సందర్శించారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆన్ లైన్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆన్ లైన్ చేయడం విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ముక్కెర ఈశ్వర్, ఏపీఓ అరుణ, ఉపాధి హామీ ఈసీ కిషోర్, క్లస్టర్ టిఏ సుధాకర్, టిఏ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీదేవి, కళ్యాణి, రాధమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు సురేష్, మోహన్, కరుణాకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

- **పొరపాట్లు జరగకూడదు**
- **జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



**కాటారం జనవరి 17 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని కొత్తపెల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు .ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సిద్ధం చేసిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఎలాంటి లోటుపాట్లుకు తావులేకుండా ఖచ్చితత్వం తో నమోదులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కాటారం మండలం కొత్తపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. విచారణ టీములు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయానికి పనికి రాని భూముల వివరాల పక్కాగా నమోదులు సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక మిగతా 2లో..

# హెల్మెట్ ధరించడం సురక్షితం

- **ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..**
- **రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం..**
- **మద్యం సేవించి వాహనాలు నడపరాదు..**
- **రోడ్డు భద్రత వారోత్సవాల్లో బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు వాహనదారులు ఆటో డ్రైవర్లు..**
- **ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ**



**ఏటూరునాగారం, జనవరి 17(జనంసాక్షి) :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం సురక్షితం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా తలకు బలమైన గాయాలు కాకుండా తమ నిండు ప్రాణాలను కాపాడుకోగలుగుతారని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం ఎంతో శ్రేయస్కరమని రోడ్డు భద్రత తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించడం ద్వారా తమ కుటుంబ సభ్యులకు కడుపుకోత మిగిల్చకుండా సురక్షితంగా క్షేమంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడుపుతారని మద్యం సేవించి వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు యువత ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు నష్టాలు ప్రజలకు వాహనదారులకు యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారులకు ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు. ఆటో డ్రైవర్లు ర్యాలీ నీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి హెల్మెట్ ధరించండి, తమ ప్రాణాలను కాపాడుకోండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్, సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిట మట రఘు లు మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని, వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం, నిబంధనలు మిగతా 2లో..



## నృసింహుని సేవలో ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు

- **యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు**

**భూపాలపల్లి, జనవరి 17 (జనం సాక్షి):** యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో వీఐపీ బ్రేక్ దర్శనంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు - పద్మ దంపతులు ఉత్తర ద్వారం గుండా వెళ్ళి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేదాశీర్వచన మండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# హెల్మెట్ ధరించడం సురక్షితం





పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కువగా యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి 60 వేలకు పైగా మృత్యువాత పడి రోడ్డు ప్రమాదాలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందన్నారు. యువత నిత్యం మద్యం కు, డ్రగ్స్ కు బానిసై, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, హెల్మెట్ ధరించకుండా, అతివేగంగా ప్రమాదకరంగా, డ్రైవింగ్ చేయడం ద్వారా నే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. స్థానికంగా గతంలో ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా వివరిస్తూ ప్రమాదానికి గల కారణాలను కళ్ళకు కట్టినట్టు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు ఆటో లు హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి పెట్రోల్ బంకులలో పెట్రోల్ కు వెళ్ళినప్పుడు అట్టివారికి పెట్రోల్ పోయకుండా నిరాకరించాలని, కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ పెద్దలు పోలీస్ అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా పలువు వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకొని ఫ్లెక్సీలు వాల్ పోస్టర్లు రోడ్లపై చిన్నచిన్న బడ్డీ కోట్లు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు కనిపించకుండా పోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయని వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మెకానిక్ దారులు, బైక్ షోరూం వారు, వాహనాలకు రేడియం స్టిక్కర్లు, మిర్రర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచనలు జారీ చేయాలని, కొన్ని వాహనాలకు సైడ్ మిర్రర్లు లేకపోవడం ద్వారా వెనుక నుండి సైడ్ వచ్చే పెద్ద వాహనాలు కనిపించక వాహనదారుల తప్పిదం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతూనే తెలిపారు. 163 జాతీయ రహదారి పై వేరే రాష్ట్రానికి చెందిన ఓ యువకుడు సైకిల్ యాత్ర చేసుకుంటూ సైకిల్ పై హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం చూసిన స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆ సైకిల్ యాత్రికుని పిలిచి వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించి సైకిల్ పై ప్రయాణించే ముందు కూడా తలకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు నష్టాలు ఆ యాత్రికుడు ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు స్పష్టంగా వివరించాడు. ఇట్టి యాత్రికుని అధికారులు వాహనదారులు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ చేతుల మీదుగా పలువురు వాహనా దారులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తామని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు యువత ప్రమాణం చేశారు. రోడ్డు నివారణ చర్యలు, హెల్మెట్ ప్రాముఖ్యతపై ఏటూరునాగారం కు చెందిన ప్రముఖ నటుడు మిమిక్రీ ఆర్టిస్ట్ డాన్స్ మాస్టర్ ఉపాధ్యాయులు కోడి వెంకట్ గతంలో రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రాణాల విలువపై ఒక ఆల్బమ్ చిత్రీకరించారు. ఈ సందర్భంగా అధికారులు వాహనదారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పీఎఫ్ పోలీసులు, ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, ప్రజా ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నియామకం

**భూపాలపల్లి, జనవరి 17 (జనం సాక్షి):** జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి ఆదేశానుసారము, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ/ఎస్టి, పిసిఆర్/పిఓఏ ఆక్ట్,1989, జయశంకర్ భూపాలపల్లి నందు. కేటగిరి (1) నందు ఐదుగురు అనధికార సభ్యులు షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు సభ్యత్వము కొరకు ధరఖాస్తు కోరనైనవి. కావున ఆసక్తి గల షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు (షెడ్యూల్డ్ కులముల / షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఆర్గనైజేషన్ / అసోసియేషన్ కు చెందిన వారై ఉండవలెను వారు షెడ్యూల్డ్ కులముల/ షెడ్యూల్డ్ తెగల వారికి చేసిన సేవా కార్యక్రమములతో) తేది 22-01-2025 సాయంత్రము 05.00 గంటలలోపు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము ఐ డి ఓ సి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు దరఖాస్తు చేసుకొనగలరు, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి రెమ్యునేషన్, టి ఏ/డి ఎ లు ఉండవు.

## జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి

**బోథ్ జనవరి 17(జనంసాక్షి) :** బోథ్ లో ఇటీవల రెండు రోజుల క్రితం నిర్వహించిన సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి జర్నలిస్టులను ఉద్దేశించి కించపరిచే వాక్యాలు చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను ఎవరికైనా బాధ కలిగిస్తే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నామని, క్షమాపణ చెబుతున్నామని పేర్కొన్నారు. జర్నలిస్టులు అంటే తమకు ఎంతో గౌరవం ఉందన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ (ఫ్లెబోటమిస్ట్) ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానం

**ములుగు ప్రతినిధి, జనవరి 16(జనంసాక్షి) :** జిల్లా అన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు రిజిష్టర్ అయినా కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు చేయుటకు ఎం ఎల్ టి/ డి ఎం ఎల్ టి/ జియన్ఎం/ ఏఎన్ఎం/డిగ్రీ కోర్సు చేసిన వారు అర్హులు అని జనవరి 18 వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ముఖాముఖి పరీక్షలు నిర్వించనున్నట్లు జిల్లాలోని నిరుద్యగ యువతి యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ పరీక్షలకు హాజరయ్యే వారు తమ ఒర్జినల్ సర్టిఫికెట్స్ బ్యాంక్, పాన్, ఆధార్, ఫొటోస్ తీసుకొని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలపడం జరిగింది. తదుపరి వివరాల కోసం జిల్లా మేనేజర్, డివిజనల్ మేనేజర్, హెచ్ అర్ 94408446172, 9949221105, 9652076728 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**నల్లబెల్లి, జనవరి 17 (జనంసాక్షి):** మండలంలోని రంగాపురం, నల్లబెల్లి, నందిగామ, మేడపల్లి, మూడు చెక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు నల్లబెల్లి విద్యుత్ ఏఈ హరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓరియంట్' ఎన్నికలు నిర్వహించాలి

**కాసిపేట, జనవరి 17 (జనంసాక్షి) :** కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలపై శు క్రవారం ఆదిలాబాద్లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ రాజశ్వరమ్మ ఆధ్వర్యంలో యూని యన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. మెజార్టీ నాలుగు యూనియన్ల తరుపున ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం ఓరియంట్ సిమెంట్ కంపెనీని అదానీ గ్రూపులు కొనుగోలు చేయడంతో యాజ మాన్యం మార్పు పక్రియ కొనసాగు తుండగా, ఎన్నికలు వాయిదా వేయాలని ఓరియంట్ యాజమా న్యం తరుపున అధికారులు కోరారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణ వచ్చే టీములకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి గ్రామసభల్లో జాభితా ప్రదర్శన చేసి అర్హులను ఎంపిక చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా,రేషన్ కార్డుల సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని జాబితాలో పేర్లు లేని కుటుంబాలు సర్వే అధికారి వద్ద తన పేర్లు నమోదుచేసుకోవచ్చునని తెలిపారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు, రాళ్లు, రప్పలు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా? వస్తే అట్టి కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు, ఎంపివో వీరస్వామి, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, ఏఈఓ దివ్య జ్యోతి, కార్యదర్శి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల మండల కమిటీ అధ్యక్షులుగా ఇరుగురాల సమ్మరాజు

**మహదేవపూర్, జనవరి 17 (జనంసాక్షి) :** ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీల లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహాదేవపూర్ మండల కమిటీ అధ్యక్షులుగా ఇరుగురాల సమ్మరాజు మాదిగ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకళామండల అధ్యక్షులు బోనపాకల కుమార్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగిందని తమ ప్రకటనలు పేర్కొన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోలక్ష డబ్బులు కళానాయకులసమావేశం



జరిగింది. అధ్యక్షులుగా ఇరుగురాల సమ్మరాజు, ఉపాధ్యక్షులు అటకాపురం రాజేష్, కార్యదర్శి మంచినీళ్ల మదులను జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమంల మాదిగ మాదిగ ఉప కులాల నాయకులందరూ పాల్గొని ఈ యొక్క సభనువిజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## ఏడాదిలో పైసా పని చేశారా?

- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**నెన్నెల, జనవరి17 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం ఒక్కటైనా కొత్త పని తీసుకొచ్చారా అంటూ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రశ్నించారు. శుక్రవారం నెన్నెలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎమ్మెల్యే వినోద్ పైసా పని చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ సర్కారు ఎన్నికలకంటే ముందే నియోజకవర్గ అభివృద్ధికి రూ . 30 కోట్లు ఇచ్చిందని, ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత అవే పనులు చేస్తూ కాంగ్రెస్సే చేపడుతుందని చెప్పు కోవడం సిగ్గు చేటన్నారు. నెన్నెల మండలంలోని ప్రతి గ్రామానికీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్న తపనతో విడుతల వారీగా నిధులు తీసుకువచ్చామని గుర్తు చేశారు. కోణంపేట రోడ్డు, ఎర్రవాగు వంతెన, నెన్నెల ప్రధాన రోడ్డు, కుష్నపల్లి-నెన్నెల రోడ్డు, కొత్తగూడెం, బొప్పారం బీటీ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయన్నారు.

# న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ



నర్సంపేట,జనవరి 18, (జనంసాక్షి) :నర్సంపేట పట్టణంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ నాయకులు కార్యకర్తలు కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాచర్ల బాలరాజు శుక్రవారం మాట్లాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం పోరాడుతూ భావ సారూప్యం కలిగినటువంటి వివిధ విప్లవ రైతాంగ సంఘాల విలీనం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కృషి జరుగుతుందని అన్నారుఈ క్రమంలోనే రెండు , వేర్వేరు నిర్మాణాలు కలిగిన ఏఐకేఎంఎస్ సంస్థలు విలీనం కావడానికి ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు .ఈ క్రమంలోనే ఈ నెల 19వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఏర్పాటు చేయడమైనదని ఆయన అన్నారు.ఈ సభ ప్రారంభం కు ముందు ఉదయం 10 గంటలకు ఓసి క్లబ్ నుండి గంగపుత్ర సంఘం భవనం వరకు ర్యాలీ ఉంటుందని , గంగపుత్ర భవనంలో కౌన్సిల్ ప్రారంభమవుతుందని సభకు అధ్యక్ష వర్గంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు వి.కోటేశ్వరరావు ,మామిడాల బిక్షపతి. వ్యవహరిస్తారని ప్రధాన వంగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య. హాజరై ప్రసంగిస్తారని ఇంకా ఈ సభలో ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న . గౌని ఐలయ్య. ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ సభలో మోడీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల అమలు కోసం అలాగే కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధాన బిల్లును వ్యతిరేకిస్తూ తీసుకోబోవు భవిష్యత్తు కార్యాచరణను మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏడు వాగ్దానాలు అమలు కోసం అందులో ముఖ్యంగా రైతాంగానికి ఇచ్చిన హామీలపై చర్చ ఉంటుందన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని నాయకులు కార్యకర్తలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాడ అశోక్ గుగులోతు భద్రాజి .రమేష్ భీమ గాని మల్లయ్య ఎన్ సూరయ్య ఆకుతోట రాజు .చిరంజీవి పిఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పూలక్క. పివైఎల్ జిల్లా నాయకులు రంజిత్ .పిడిఎస్యు నాయకులు అజయ్ ఐఎఫ్టియు నాయకులు అశోక్ వేముల వెంకన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేద విద్యార్థికి అండగా నిలిచిన దొంతి అవియుక్త్ రెడ్డి

◆ **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి రూ.55 వేల 990 ల్యాప్ ట్యాప్ అందజేత**



చెన్నారావుపేట, జనవరి 17(జనంసాక్షి): నిరు పేద విద్యార్థికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు, యువ నాయకులు దొంతి అవియుక్త్ రెడ్డి అండగా నిలిచారు.ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరు పేద విద్యార్థికి రూ.55 వేల 990 విలువ గల ల్యాప్ ట్యాప్ అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన సన్ని సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లోని తాడిపెల్లి గూడెం ఎన్ఐటిలో చదువుతున్నాడు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంతెన సన్ని తండ్రి ప్రభుదాస్ లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని చెప్పుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిరుపేద విద్యార్థి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. తన కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డితో ల్యాప్ టాప్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సన్ని మాట్లాడుతూ నాకు అండగా నిలిచిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, యువ నాయకుడు అవియుక్త్ రెడ్డి లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ రాజేందర్, మాజీ సర్పంచ్ బాదావత్ మంగమ్మ మేగ్యా నాయక్, కొర్ర మోహన్, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా చారగొండ్ల ప్రసాద్



పాలకుర్తి, జనవరి 17 (జనంసాక్షి) : జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చారగొండ్ల ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ప్రసాద్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి మండల అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ పాలకుర్తి మండల ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని, ఈ పదవితో నాకు ఇంకా బాధ్యత పెరిగిందని ఆయన తెలియజేశారు. త్వరలోనే మండల నాయకుల సహకారంతో మండలంలోని అన్ని గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శులు బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరి రవీందర్, తాజా మాజీ అధ్యక్షులు చిదర జగదీశ్, ప్రధాన కార్యదర్శి నాగమళ్ళ సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా మరియు మండల నాయకులు అల్లాడి వెంకటేశ్వర్లు, బోనగిరివిద్య సాగర్, తమ్మి రాంబాబు, వనమాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అభివృద్ధిపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్ పార్టీకి నాయకులకు లేదు

◆ **కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పెండెం రామానంద్**

నర్సంపేట, జనవరి 18 (జనంసాక్షి) :నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ . శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అభివృద్ధి నిధులపై మాట్లాడే అర్హత ఇప్పుడు లేదని 5 సంవత్సరాలు ప్రజలు నిన్ను ఆదరిస్తే కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన అని చెబుతున్న నువ్వు అభివృద్ధి ఎక్కడిది అక్కడే అస్తవ్యస్తంగానే వదిలిపెట్టి పోయావన్నారు, రోడ్లుగాని, కమిటీ హాల్ గాని, మోడల్ మార్కెట్ గాని, నాన్ వెజ్ మార్కెట్ గాని, పాకాల ఆడిటోరియం గాని, ఇవన్నీ తెచ్చి ప్రజల ధనాన్ని నిధులను దుర్వినియోగం చేసి మధ్యలో వదిలేసి వెళ్లిన చరిత్ర కదా అన్ని అన్నారు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వాటన్నిటిని కూడా నిక్కచ్చిగా పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి నిధులు మేమే తెచ్చామని ప్రగర్భాలు పలకవలసిన అవసరం లేదని ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి నిధులు మంజూరు కావడం జరుగుతుం దని వారే అభివృద్ధి చేయడం జరుగుతుంది. అధికారికంగా ఎదిగి స్వార్థం రాజకీయల కోసం పార్టీలు మారిన మీరు ఎమ్మెల్యే విమర్శించే హక్కు ఉందా అని ప్రశ్నించారు మీరు భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను, ఎమ్మెల్యే రూపాయలు 40కోట్లతో పట్టణంలో అన్ని వార్డులల్లో సీసీ రోడ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తున్నామని అన్నారు ఇకపై పత్రిక సమావేశాలు పెట్టి నైతిక విలువలు మర్చిపోయి మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధ తిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణ పాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.



# ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యం : కాకర్లపూడి విక్రాంత్ బాబు



వాజేడు,(జనంసాక్షి) : ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకంలో భాగంగా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు తప్పు పడిన లబ్ధిదారులకు రుణమాఫీ డబ్బులు జమ చేయడంతో ములుగు జిల్లా వాజేడు మండలంలో రైతులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో రుణమాఫీ సంబరాలు శుక్రవారం టీజీబీవీ బ్యాంకు వద్ద జరుపుకున్నారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈనెల 26 న రిపబ్లిక్ డే సందర్భంగా మరో మూడు పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు మంజూరు చేయబోతుందని ఆయన తెలిపారు. కార్యకంలకు రైతులకు స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాణి మేకల రాంబాబు, పల్లడి నాన్న బాబు, అంకిన బోయిన నరసింహారావు, చెన్నం మోహన్ రావు, చిన్నం రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్ ఫోటోలు అద్భుతం

◆ **ఆవిష్కరించిన జిల్లా న్యాయమూర్తి. డాక్టర్, పి శివరాం ప్రసాద్**



అదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :జనంసాక్షి దినపత్రిక 2025వ సంవత్సరం క్యాలెండర్ లో ముద్రించిన జిల్లా అందాల ఫోటోలు అద్భుతం అని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ డాక్టర్ పి శివరాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ప్రధాన కోర్టు కార్యాలయం లోని ఆయన ఛాంబర్‌లో జనంసాక్షి క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో ముద్రించి ఉన్న అదిలాబాద్ జిల్లా ప్రకృతి రమణీయత అందాలు ఇంకా వివిధ రకాల పక్షుల ఫోటోలను చూసి న్యాయమూర్తి మంత్ర ముగ్ధులయ్యారు. ఇన్ని ప్రకృతి అందాలు జిల్లాలో కొలువై ఉన్నాయా అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రకృతి అందాలను చిత్రించిన వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ప్రతిభను న్యాయమూర్తి అభినందించారు. కార్యక్రమంలో పి రామన్న పర్సనల్ అసిస్టెంట్ జిల్లా కోర్టు. ఉన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



అదిలాబాద్ ప్రతినిది,(జనంసాక్షి) :ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం ఐన ల్యాండ్రి షాపు యజమానికి శుక్రవారం జిల్లా బీసీ సంగం ఆధ్వర్యంలో షాపు దగ్ధం ఐన యజమానికి ఆర్థిక సాయంగా సంఘ భవనంలో పదిహేను వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈసందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ కాలనీలో కె సంటెన్న గత కొన్ని సంవత్సరాల నుంచి ల్యాండ్రి షాపు పెట్టుకుని పని చేసుకుంటున్నాడన్నారు. ఐతే కొద్ది రోజుల కిందట అతని ల్యాండ్రి షాపు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం అయ్యిందన్నారు .దీంతో అతను ఆర్థికంగా నష్టపోవడం జరిగిందని జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో అతనికి శుక్రవారం పదిహేను వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం




చెన్నారావుపేట, జనవరి 17(జనంసాక్షి): మృతుడి కుటుంబానికి ఖాదర్ పేట గ్రామానికి చెందిన యువకులు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించారు. ఇదే గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణమూర్తి ఇటీవల బ్రెయిన్ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన కొంతమంది యువకులు రూ. 10 వేల ఆర్థిక సహాయంను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామస్తులు కూస రవికుమార్, ఎరుకల రాజ్ కుమార్, పెండ్లి మల్లయ్య, విజేందర్, వీరమల్ల మహేందర్, ఎలుగాల మల్లయ్య, కడుదూరి రాజ్ కుమార్, పెండ్లి కుమారస్వామి, పాల్గొన్నారు.

# కన్నుల పండువగా త్రిశూలస్నానం





**భీమదేవరపల్లి, జనవరి 17,(జనంసాక్షి) :**వీరభద్ర స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం త్రిశూల స్నానం కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. గణపతి పూజ, గవ్యాంతం, మహాపూర్ణాహుతి, కలశోధ్వాసన, మహాకుంభాభిషేకం, అవబృతం తదితర కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకిలో తీసుకురాగా ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు,ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మల్కనూర్ ఎస్సై సాయిబాబు,త్రిశూల కళాశాలను ఎత్తుకున్నారు. వీరశైవులు మంగళ వాయిద్యాల మధ్య వీరభద్ర పల్లెరం చేశారు. వీర శైవులు విన్యాసాలు చేయగా ఉత్సవమూర్తులను, త్రిశూల కళాశాలను పవిత్ర కొనేరుకు తీసుకెళ్ళి స్నపనం నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున కోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ త్రిశూల స్నానం చేయడం వల్ల శారీరక రుగ్మతలు తొలగి శరీరం కాంతివంతమై ఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఈవో కిషన్ రావు, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ములకనూరు ఎస్సై సాయిబాబు,ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు,అర్చకులు వినయ్ శర్మ,సందీప్, రాజయ్య, వీరభద్రయ్య, రవి శర్మ,ధర్మకర్తలు సమ్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వే సమగ్రంగా చేపట్టాలి

- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి
- అర్ఎన్ఆర్ కమీషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి




**పాలకుర్తి, జనవరి 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలకు చేస్తున్న సర్వే సమగ్రంగా ఉండాలని, ఆర్ఎన్ఆర్( కమిషనర్ ఆఫ్ రిహాబిలిటేషన్, అండ్ రీ సెటిల్మెంట్) కమీషనర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు, శుక్రవారం మండల కేంద్రంలోని గుట్ట పరిసరాల్లో నివాసం ఉంటున్న లబ్దిదారుల ఇండ్లలో అధికారులు సర్వే చేస్తుండగా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి చినయ్ కృష్ణారెడ్డి తనిఖీ చేసి పరిశీలించారు, అక్కడ ఉన్న లబ్దిదారులను మీకు రేషన్ కార్డు ఉందా, లేకుంటే ఎందుకు లేదని ప్రశ్నించారు. వ్యవసాయ భూమి ఎంత ఉంది అని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్నారు, ప్రతి పేదవాడికి లబ్ధి పొందేలా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒక కుటుంబం 100 రోజులకు కనీసం 20 రోజుల పని దినాలు ఉండాలని, వారికి సెంటు వ్యవసాయ భూమి కూడా ఉండకూడదని, అప్పుడే మాత్రమే వారికి ఏడాదికి రైతు ఆత్మీయ భరోసా కింద రూ. 12 వేలు వర్తిస్తుందని తెలిపారు. అధికారులు ఇంటికి ఇంటింటికి వెళ్లి సర్వే చేయాల్సిందేనని సూచించారు. లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి పథకం మొదటి విడతలో నిరుపేదలకు మాత్రమే అందచేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు కూడా నిరుపేదలకే చెందేలా అదికారులు సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఈ నెల 20 వరకు సర్వేను పూర్తి చేయాలని, ప్రజలు ఎవరు కూడా అయోమ యానికి గురికావద్దని సూచించారు. ఆయన వెంట డిఆర్డిఓ పిడి వసంత, డీఎస్ఓ సరస్వతీ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో రాములు, హౌసింగ్ డి ఈ సాయిరాం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల చారి, ఎంపీ ఓ రవీందర్, ఆర్ఐ రాకేష్, ఏపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శి కపిలవాయి వెంకటాచారి, తదితరులు ఉన్నారు.

# కొత్తకొండకు పోటెత్తిన భక్తజనం

- వైభవంగా నాగవెల్లి, వసంతోత్సవం
- కనుల పండువగా త్రిశూల స్నానం
- ఆకట్టుకున్న వీరశైవుల విన్యాసాలు




**భీమదేవరపల్లి, జనవరి 17(జనంసాక్షి) :** కోరమీసాల కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం భక్తజనం పోటెత్తింది. ఆలయంలో క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి.స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు గంటల తరబడి వేచి ఉన్నారు. కోరిన కోర్కెలు తీర్చాలని కోరమీసాలు సమర్పించారు. తమ గండాలు తొలగిపోవాలని గండ దీపం వద్ద నూనె పోశారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసి కోడె మొక్కలు చెల్లించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఈవో కిషన్‌రావు, ఖాజీపేట్ ఏసిపి తిరుమల్, ఎల్కతుర్తి సీఐ పుల్ రమేష్, ముల్కనూర్ ఎస్సైలు సాయిబాబు,దివ్య, పోలీసులు భక్తులకు సేవలందించారు. భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో సర్కస్, రంగుల రాట్నం, జాతరలో వెలసిన దుకాణాలు సందడిగా మారాయి. శీనేడు అగ్నిగుండాలు, స్వామివారి గ్రామ పర్యటన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వేకువజామున అగ్నిగుండాల కార్యక్రమం జరుగుతుంది. శరభ శరభ అంటూ భక్తులు నిప్పు కణికలపై భక్తిపారవశ్యంతో నడువనున్నారు. అదే రోజు సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటన ఉంటుంది. దీంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ చైర్మన్, ఈవో తెలిపారు.



# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ అండ

- జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్



**జనగామ ప్రతినిధి, జనవరి 17(జనంసాక్షి):** జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో చూడి కట్టని పాడి పశువులకు చికిత్స చేయుటకు వెటర్నరీ డాక్టర్లు వచ్చి పాడి రైతులు పశువులకు చికిత్స చేయించారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని పశువులకు ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నటీ డాక్టర్లు జయపాల్ రెడ్డి, శ్రీనివాస్, గోపాలమిత్ర హరి, శ్రీకాంత్, హరి బాబూ మరియు విజయ డైరీ పాల ఉత్పత్తి దారులు చాపల నర్సింహులు ,బనుక బిక్షపతి,తాంద్ర రాములు, కొలిపాక రాజు , రాజు ఉమేష్ మరియు నాయకులు బాలల సుధాకర్ పత్తి నరేందర్ బత్తుల లక్ష్మీనారాయణ, తాంద్ర ప్రవీణ్,ఆవుల మహేష్, పత్తి ప్రకాష్, రాజు ,శీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**వరంగల్ ఈస్ట్, జనవరి 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ఇండ్ల వద్ద సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన వారి అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే అధికారులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో మాటూరి సతీష్



**రేగొండ,జనవరి 17(జనంసాక్షి):** అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ అన్నారు. మండలంలోని కోడవటంచ గ్రామంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేకు శుక్రవారం ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని,చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభు త్వం ఆ విధమైన మోసపూరిత విధానాలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఉండే విధంగా నాయకులు చూడాలన్నారు. నూతన రేషన్ కార్డుల విషయంలోనూ దళారులకు చోటివ్వరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు చేరే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పేదల తరుపున పోరాడుతామని హెచ్చరి ంచారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు పెండెల రాజు, రాజకుమార్, అఖిల్, పాణి, శివ, రమేష్‌లు పాల్గొన్నారు.

# స్నేహితుల ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



చెన్నారావుపేట, జనవరి 17 (జనంసాక్షి): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో బాధిత కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. ఇటీవల కలకొండ లక్ష్మణమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. అతనితో పాటు చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుడి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.అతని కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు సహాయంగా అతని కుటుంబానికి 1 క్వింటాల్ బియ్యాన్ని ఆర్థిక సహాయంగా శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు చింతకాయల లక్ష్మీనారాయణ, కన్నం భాస్కర్, మొగులాజి ఈశ్వర్, మండల మల్లయ్య, నాంపల్లి సంపత్, గోడిశాల వీరస్వామి, కందకట్ల ఆనందం, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు, లక్క స్వామి, మేకల సదానందం, కుండె కోటేశ్వర్, ఆటకళ్ళ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**భీమదేవరపల్లి,జనవరి 17(జనంసాక్షి) :**ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు మకర సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభం,గుమ్మడి కాయతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా వేద ఆశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కోరిన వరాలు ఇచ్చే కొంగు బంగారం కొత్తకొండ విరభద్ర స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో పి కిషన్ రావు, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు వినయ్



శర్మ శరత్ చంద్ర,మాజీ జెడ్పిటిసి చాడ సరిత మండల పార్టీ ఇంచార్జ్ భూపతి రాజుమాజీ వైస్ ఎంపీపీ సంపత్ మాజీ మండల ఆప్షన్ నంబర్ మహమ్మద్ జానీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి మాజీ ఏఎంసి డైరెక్టర్ బానోత్ వసంత్ రావు

**నేరడిగొండ, జనవరి17(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలము ఆకర్షితులై బిఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ అధ్వర్యంలో మండలంలోని కుంటాల గ్రామానికి చెందిన బాణోత్ వసంత్ రావు మాజీ బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనను వేణుగోపాల్ చారి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## భీమన్న గుడి ప్రారంబానికి ఆహ్వానం



**బెల్లంపల్లి, జనవరి 17, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం బుదాకలాన్ (పెద్ద బుదా) గ్రామపంచాయతీలో ఆదివారం ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన భీమన్న దేవుని గుడి ప్రారంభోత్సవానికి శుక్రవారం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామికి ఆహ్వాన పత్రిక అందజేశారు. భీమన్న దేవుని గుడి ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బోనాల పండగ, ఇతర కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం గ్రామధ్యక్షుడు చింతకుంట్ల పెంటయ్య, నాయకులు బుర్స గోపాల్, బుర్స భీమయ్య, కాంగ్రెస్ నాయకులు ముక్త రాజన్న, అవగాని మొండి పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**బోథ్ జనవరి 17(జనంసాక్షి) :**తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కనుగుట్ట గ్రామ యువకులు బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ ను శుక్రవారం తన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలో హైమాస్ లైట్లు,సీసీ రోడ్లు నిర్మాణం అలాగే నీటి సౌకర్యం కల్పించాలని కోరారు.దీనికి ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.రమేష్,రవీందర్,బుచన్న,రాజు,లక్ష్మణ్,అభిలాష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిజెపి చింతల మానేపల్లి మండల అధ్యక్షునిగా డోకే రామన్న

**చింతలమానేపల్లి,(జనంసాక్షి) :**బిజెపి మండల నూతన అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాలని అంద చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ సిర్పూర్ శాసనసభ్యులు హరీష్ బాబు. నూతన అధ్యక్షుడు రామన్న మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండల అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరితో సామరస్య పూర్వకంగా ఉంటూ పార్టీ నియమ నిబంధనలకు లోబడి పార్టీ అభ్యున్నతిక పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## అర్హులకే రేషన్ కార్డులు

◆ **మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా**

**బెల్లంపల్లి, జనవరి 17, (జనంసాక్షి) :**అర్హులకే రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. శుక్రవారం ఆమె బెల్లంపల్లి పట్టణంలోని ఆరవ వార్డు ఇంక్లైన్ బస్తీలో రేషన్ కార్డుల సర్వేలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో త్వరలో రేషన్ కార్డులు అంటూ ఊరిస్తూ వచ్చింది కానీ రేషన్ కార్డులు మాత్రం ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రేషన్ కార్డులను మంజూరు చేయడం గొప్ప విషయం అన్నారు. దశాబ్దాల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదలకు గొప్ప అవకాశం అన్నారు. రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అర్హులకే రేషన్ కార్డులు అందేలా పకడ్బందీగా సర్వే చేపడుతున్నట్లు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, వార్డు కౌన్సిలర్ విజయ తిరుమల, వార్డు ఆఫీసర్ సుష్మ, ఆర్పీ రజిత, కాంగ్రెస్ నాయకులు జావీద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఓదార్పు

◆ **అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

**వరంగల్ ప్రతినిధి, జనవరి 17 (జనంసాక్షి) :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ సర్పంచ్ కుమారుడు కుక్కమూడి రమణ కుమార్ కుటుంబానికి నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్శి వాజీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండల మల్లిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కముడి సదానందం కుమారుడు కుక్కముడి రమణకుమార్ (అబ్బాస్) మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి 50 కేజీల ల బియ్యం, మాస రాజు తండ్రి మాస సమ్మయ్య మృతి చెందడంతో మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందించి అండగా ఉంటామని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్ ,ఉపాధ్యక్షులు రాధారపు వనయ్య ,సీనియర్ నాయకులు గాజు చిన్న రాజయ్య ,పులి స్వామి ,కుక్కముడి సాంబయ్య ,మైదం ఐలయ్య ,చిన్న బుచ్చిరెడ్డి ,ద్యాగం నర్సింగం ,గట్ల చంద్రమౌళి,చవ్వాని పెద్దరాజు ,రాధారపు బిక్షపతి ,రంపీస చిరంజీవి,యూత్ అధ్యక్షులు బోయిని రంజిత్ ,యూత్ నాయకులు అల్లాపురం ప్రదీప్ ,పొన్నాల మైపాల్ ,గాజు శివాజీ ,కుక్కముడి గోవర్ధన్ ,కుక్కముడి రమేష్ కుక్కముడి చిరంజీవి ,కుక్కముడి రాజేందర్ మెరుగు కుమారస్వామి,గైకోటి నాగరాజు కుక్కముడి దేవేందర్ ,మైదం అఖిల్ పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా ఉంటా

◆ **మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి, జనవరి 17, (జనంసాక్షి) :**కార్యకర్తలకు అండగా ఉంటానని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుడు పూదరి అంజన్న తండ్రి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆకుటుంబాన్ని పరామర్శించారు. పూదరి సత్యనారాయణ మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ అధికారం లేమని, నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని అన్నారు. ఎవరికి ఏకష్టం వచ్చినా తాను, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం భీమగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల విద్యాసాగర్ గౌడ్, మండల కో అప్షన్ సభ్యుడు ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ పురంశెట్టి తిరుపతి, మాజీ సర్పంచులు బోర్లకుంట శివప్రసాద్, జనగామ శంకర్, నాయకులు సింగతి రాంచందర్, సంతోషం ప్రతాప్ రెడ్డి, దురిశెట్టి రవీందర్, గడ్డం స్వామి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## అభివృద్ధితో పాటు ఆహ్లాదం



**బెల్లంపల్లి, జనవరి 17, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణ అభివృద్ధితో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదం అందించడమే తన లక్ష్యం అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. శుక్రవారం ఆమె బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం పట్టణంలోని 5వ వార్డు నెంబర్ 2 ఇంక్లైన్ బస్తిలో 5 లక్షల నిధులతో నూతన చిల్డ్రన్స్ పార్క్ పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషితో బెల్లంపల్లి పట్టణానికి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేసుకుంటున్నామని అన్నారు. బెల్లంపల్లి పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు పార్కులను నిర్మిస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, కౌన్సిలర్ విజయ తిరుమల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

**భూపాలపల్లి, జనవరి 17 (జనంసాక్షి):**పూర్వ విద్యార్థుల కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాడెంట్, సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె పిల్లలు ముగ్గురు సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుకున్నారు. కావున శుక్రవారం సంఘమిత్ర ట్రస్ట్ సభ్యులు బొమ్మ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ సంఘమిత్ర కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ట్రస్టు తరపున నిరుపేదలైన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఇ. హరికృష్ణ, లెక్చరర్స్ ఆనంద్, టీ.నరేష్, ఎన్. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**బెల్లంపల్లి, జనవరి 17, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మెట్ పల్లి గ్రామంలో శుక్రవారం సున్నం లింగయ్యకు మంజూరైన 39 వేల రూపాయల చెక్కును బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం మాజీ ఎంపీటీసీ దాగం రమేష్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా దాగం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ఎవరికి ఏఆపద వచ్చినా అక్కున చేర్చుకునే ప్రభుత్వం అని అన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాడి పవన్ కుమార్, రాంటెంకి బిక్షపతి, సున్నం కుమార్, జాడి చంద్రయ్య, ఒరేం రాము, డీసీసీ సభ్యుడు లావుడ్య రమేష్, జాడి చందు, దుగుట రమేష్ పాల్గొన్నారు.



# సంక్రాంతికి వచ్చి అదృశ్యమై

◆ అత్తగారింటికి వచ్చిన అల్లుడు అదృశ్యం ◆ ఆందోళనలో కుటుంబ సభ్యులు

**పాలకుర్తి, జనవరి 17(జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా అత్తగారి ఇంటిలో అనందంగా గడుపుదామన్న వ్యక్తి ఆదృశ్యమైన ఘటన మండలంలోని బొమ్మెర గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్‌లోని కొత్తపేటకు చెందిన నాలుకల రవికుమార్ అనే యువకుడు మండలం బమ్మెర గ్రామానికి చెందిన జయంతితో గత నెల 26న వివాహమాడాడు, తొలి పండుగ అత్తారింటి వద్ద జరుపుకుందామని ఈ నెల 15న బమ్మెర గ్రామానికి వచ్చాడు. రవికుమార్ భార్య జయంతి పది రోజుల క్రితమే తల్లిగారింటికి వచ్చింది. కాగా రవికుమార్ కనుమ పండుగ రోజున జమ్మెర గ్రామ శివారులో జరిగే అలేటి ఎల్లవ్వ జాతరకు భార్యతో కలిసి వెళ్ళాడు. తిరిగి



అత్తగారింటికి వచ్చిన తర్వాత రవికు మార్ స్నేహితులను కలిసి వస్తానని చెప్పి, అదే రోజు రాత్రి 7:30 గంటలకు ఇంటి నుండి బయటికి వెళ్ళాడు, కొద్దిసేపటి తర్వాత భార్య ఫోన్ చేయగా స్నేహితులతో ఉన్నారని వారు కారులో డ్రాప్ చేస్తారని సమాధానం ఇచ్చాడు. కొన్ని గంటల తర్వాత భార్య ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని వచ్చింది. ఎన్నిసార్లు ఫోన్ చేసిన భర్త నుంచి సమాధానం రాలేదు. దీంతో ఆందోళన చెందిన భార్య, అత్తమామలు ఆచూకి కోసం ప్రయత్నించారు రవికుమార్ ఆచూకీ తెలియకపోవడంతో గురువారు మద్యాహ్నం స్థానిక పోలీస్ పిర్యాదు చేశారు. జయంతి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతాం

◆ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి శ్రీను చైతన్య

**పెద్దవంగర, జనవరి 17(జనంసాక్షి) :**మండల ప్రజలకు త్వరలోనే ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి శ్రీను- చైతన్య దంపతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తమ సొంత ఖర్చులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని చెప్పారు. గతంలో సైతం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు రూ. 80 వేల విలువచేసే ఆల్ ఇన్ వన్ లు, పరీక్ష సామాగ్రిని, ప్రత్యేక తరగతుల నిర్వహణలో సాయంత్రం స్నాక్ అందించినట్లు తెలిపారు. వీటితో పాటుగా త్వరలోనే 1000 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, తాము సంపాదించిన వార్షిక ఆదాయంలో కొంత మొత్తం పేద ప్రజల కోసం వెచ్చిస్తామన్నారు. విద్యార్థులకు, వృద్ధులకు, గ్రామ ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. సుంకరి శ్రీను- చైతన్య దంపతులు పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం కోసం వారు ఎంచుకున్న లక్ష్యాలు, ఆశయాలు ఎంతో ఉన్నతమైనవని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, తమకు తోచిన స్థాయిలో ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బోనగిరి లింగమూర్తి, వెం సుంకరి అంజయ్య, సుంకరి ప్రశాంత్, కుటుంబ సభ్యులు సుంకరి నర్సమ్మ, యాకయ్య, శైలజ, చిలుక సరోజ, సంపత్, ఉడుగు జయమ్మ, కృష్ణస్ తదితరులు పాల్గొన్నారు..

# మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

**పాలకుర్తి, జనవరి 17(జనంసాక్షి) :**కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ, స్మారక భవనంలో జిల్లా కమిటి సమావేశం జరిగింది. అంతకు ముందు ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం నయా ఉదార విధానాలను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దేశంలోని సంపదను నరేంద్రమోది ప్రభుత్వం దోచి పెడుతుం దని విమర్శించారు. వికసీత్ భారత్ అంటూ ప్రజలను మోసం చేస్తుందని విమ ర్శించారు. రాష్ట్రంలో కూడా అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వం నిర్ణయాల వల్ల ఆసంతృప్తి పెరుగు తుందని అన్నారు ఎన్నకల హామీల్లో కేవలం రెండు పథకాలు మాత్రమే అమలు కాగా, మిగితా పథకాల అమలుపై మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రాపర్తి రాజు, సింగారపు రమేష్, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, బూడిద గోపి, జోగు ప్రకాష్, చిట్యాల సోమన్న, మునిగెల రమేష్, చందునాయక్, భోద నరేందర్, బెల్లంకొండ వెంకటేష్, యాకయ్య, మాచెర్ల సారయ్య, సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్ ఉన్నారు.




# గోపాల్ రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తాం

◆ సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

**బచ్చన్నపేట, జనవరి 17 (జనంసాక్షి) :**వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ మాజీ శాసన సభ్యులు గబ్బెట గోపాల్ రెడ్డి పోరాటా స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున గోపాల్ నగర్ చౌరస్తాలో గబ్బేట గోపాల్ రెడ్డి స్థూపం నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి సిపిఎం గోపాల్ నగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జనగామ ప్రాంతం నుండి పురుడు పోసుకుందని ఆనాడు సాగిన సాయుధ పోరాటంలో గోపాల్ రెడ్డి ఖీలక భూమిక పోషించి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై



నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తు సిపిఎం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బచ్చన్నపేట మండల ఇన్చార్జి జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య,రావుల రవీందర్, బైరగొని బలరాం,అన్నబోయిన రాజు, తాడెం రాములు,రామగళ్ల అశోక్,బాలరాజు,బుచ్చమ్మ,హరిచరణ, రాజేశ్వరి,రవి మల్లయ్య,మమత,కవిత,లత కుమారి,కిష్టయ్య పాల్గొన్నారు

# పాతముగ్ధుంపురంలో అధికారుల సర్వే

**చెన్నారావుపేట, జనవరి 17 (జనంసాక్షి):** మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో అధికారులు సర్వేను నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార




భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి నాలుగు పథకాలపై గ్రామంలో సర్వేను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్వే టీం లీడర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రావుల వింధ్య, ఏఈఓ అశోక్, రెవెన్యూ అసిస్టెంట్ చందు, ఈజిఎస్ టి ఏ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శంషోద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలెపల్లి బిక్షపతి, శంకేశి రంజిత్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్, కారోబార్ సాంబయ్య, మైదం బాబు, మాదాసి రమేష్, పటాన్ యాకూబ్, షేక్ పాషా, పటాన్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

◆ సింగరేణి జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**గణపురం, జనవరి 17 (జనంసాక్షి):** సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 19 న నగరంపల్లిలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఏరియాలోని ఓసీ-3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు రేమెడియేషన్ మేజర్స్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 19 ఆదివారం



ఉదయం 8 గంటలకు నగరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నిపుణులైన సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 2డీ-ఎకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి కె. మారుతి తెలిపారు. నగరంపల్లి కొండంపల్లి, ధర్మారావుపేట పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సింగరేణి సంస్థ అందిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

**నల్లబెల్లి, జనవరి 17 (జనంసాక్షి):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని ఎస్సై గోవర్ధన్ అన్నారు. గత నాలుగు సంవత్సరంల నుండి నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న రవీందర్‌కు వీడ్కోలు సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏ శాఖలోనైనా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరిగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో నీతి నిజాయితీతో ఉన్నప్పుడే మంచి గుర్తుకు వస్తుందని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రవీందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతాంగ ఉద్యమాల బలోపేతంకై ఏఐకేఎంఎస్‌ల విలీన సభను జయప్రదం చేయాలి

◆ వ్యవసాయ రంగ కార్పొరేటీకరణ విధానాలను ప్రతిఘటిద్దాం

◆ అఖిలభారత రైతు కూలి సంఘం, ఏఐకేఎంఎస్

**కొత్తగూడ, జనవరి 17 (జనంసాక్షి) :** అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బూర్కా వెంకటన్న కొత్తగూడలోని బూరుగుంపు. ముష్మి గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బూర్క వెంకటన్న, ఇడంపాక శ్రీశైలం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఎస్‌డిఎల్‌సి కార్యదర్శిలు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం పూర్తిగా పెట్టుబడుదారి వ్యవస్థగా మారిపోయిందని, వాస్తవంగా గతంతో పోల్చుకుంటే అనేక పరిమాణాత్మక మార్పులతో నేటికీ దళారులు రాజ్యమేలుతున్నారని ఈ సందర్భంగా నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ ఆకాంక్షించే అందరం ఒకటవుదామని కోరుతూ ఈ నెల 19వ తారీఖున మహబూబాద్ జిల్లా కేంద్రంలో జరుగు అఖిలభారత రైతుకూలీ సంఘాల విలీన సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, వజ్జ సమ్మక్క,ఈసం సారయ్య, ఈసం జగ్గారావు, జోగ వెంకటయ్య, పిట్టల దేవేందర్, గట్టి సురేందర్, పసునూరి రాజమల్లు, రామస్వామి, రాజా, మోహన్, రాములు, ఐలబోయిన నరేష్, జామ్లు, లక్ష్మయ్య, బంగారు లక్ష్మణ్, పూనెం మోహన్ రావు ఉపసర్పంచ్, గట్టి సమ్మక్క, రామ, లక్ష్మి, సంధ్య, మల్లమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లి గణపురం మండలాల లారీ అసోసియేషన్ సమ్మె

◆ ఆర్థిక పరిస్థితి బాగా లేక మరణించిన లారీ ఓవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**భూపాలపల్లి, జనవరి 17 (జనంసాక్షి):**భూపాలపల్లి పట్టణం కేంద్రంలో 8 రోజులకు భూపాలపల్లి ఘనపూర్ మండలాల లారీ ఓనర్స్ అసోసియేషన్ మెయింటెనెన్స్ కిరాయి పెంచాలని సమ్మె చేస్తున్నారు దానిలో భాగంగా గురువారం నాడు భూపాలపల్లి పట్టణం లో భూపాలపల్లి, ఘనపూర్ మండలాల లారీ అసోసియేషన్ అధ్యక్షులు మేకల చంద్రయ్య, జంగారావు టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట రవిలు కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ వారికి మెయింటెనెన్స్ కిరాయి పెంచాలని రాతపూర్వ కంగా 5 సార్లు నోటీస్ ఇచ్చినప్పటికీ ట్రాన్స్పోర్ట్ వారు నుంచి ఎలాంటి స్పందన లేని కారణంగా సమ్మె చేస్తున్నాం. మెయింటెనెన్స్ పెరుగుతున్నప్పటికీ కిరాయి పెంచకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా పాత రేటు విధానంతో కిరాయి కట్టిస్తున్నందున మాకు అనేక ఆర్థిక ఇబ్బందులు ఫైనాన్సుల్ కట్టలేని పరిస్థితి ఏర్పడింది, ఈ విషయంపై లారీ ట్రాన్స్పోర్ట్ వారిని స్థానిక జీఎం నూ ఎమ్మెల్యే కలిసి వారి సమస్యలను వివరించినట్టు తెలిపారు. దీనిపై జిఎం , స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కరించగలరని కోరుతున్నారు. కొన్ని రోజుల క్రితం కాసింపల్లి కి చెందిన లారీ ఓనర్ నారవేణి రాజు ఆర్థిక పరిస్థితి బాగాలేక మరణించారు వారి కుటుంబానికి లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున అందరు కలిసి రెండు లక్షల రూపాయల ఫిక్స్ డిపాజిట్ దానికీ సంబందించిన పత్రాలను వారి భార్య రాధిక, వారి పిల్లలు వెన్నెల, అవంతిక, కృత్తికలా వారి భవిష్యత్తు కోసం అందించారు. ఈ కార్యక్రమంలో అన్వర్ పాషా, కౌటం సురేందర్, ఏనగంటి రమేష్, తిరుపతి రావు, రవి, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర గ్రామ యూత్ కమిటీ ఎంపిక

◆ అధ్యక్షుడిగా అనపురం రాజు





**పెద్దవంగర, జనవరి 17(జనంసాక్షి) :**నూతన గ్రామ పార్టీ యూత్ కమిటీ ఎంపిక. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ యూత్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడిగా అనపురం రాజు,ప్రధాన కార్యదర్శిగా జలగం మల్లేష్, ఉపాధ్యక్షుడులుగా కూతురు సతీష్, ఎదునురి కళ్యాణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ. నాకు ఈ అవకాశం ఇచ్చిన దయాకర్ రావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్ మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్ కుమార్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ అనపురం రవి, గ్రామ పార్టీ అధ్యక్షురాలు నిమ్మల విజయ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం పురుషోత్తం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ గ్రామ పార్టీ ఉపాధ్యకుడు మందపురి సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యకుడు చిలుక భిక్షపతి నాయకులు ధర్మరాపు యాక్కయ కూతురు అణుదీప్ ఎదునూరి ఉపేందర్ నిమ్మల కార్తీక్ చిలుక వెంకటయ్య చెరుకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి

◆ అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి





**ములుగు ప్రతినిధి,జనవరి 17(జనంసాక్షి) :**మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిఆర్బీ డిఎస్పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డిఎస్పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, డిఈఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# మండలంలో కొనసాగుతున్న నాలుగు పథకాల సర్వే




**గణపురం,జనవరి 17 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే మండలంలో కొనసాగుతుంది. శుక్రవారం చెల్పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, రెవెన్యూ సిబ్బంది అశోక్‌లు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలపై సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈనెల 20 వరకు కొనసాగనున్న సర్వే ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటున్నారు. అదేవిధంగా 21 నుండి 24 వరకు గ్రామ సభలు జరగనున్నాయి.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మారపాక రవి



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 17 , (జనంసాక్షి) :**తాటికొండ గ్రామ నివాసి అయిన వేనుముద్దుల వెంకట్రాంరెడ్డి హనంకొండలోని సుబేదారిలో గల టీచర్స్ కాలనీలో మృతిచెందదడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, జనగామ జిల్లా జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మరపాక రవి శుక్రవా రం రోజున హనుమకొండలోని వెంకట్రాంరెడ్డి నివాసాని కి వెళ్లి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పిం చారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పిటిసి మార పాక రవితోపాటు గ్రామ పెద్దలు వేణుముద్దల యాదవ రెడ్డి, వేణుముద్దల సత్యనారాయణ రెడ్డి, అడ్వకేట్ లు వేణుముద్దుల మల్లారెడ్డి, వేణుముద్దుల రమేష్ రెడ్డి, రిటైర్డ్ విద్యుత్ అధికారి వేణుముద్దుల సంజీవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, నాయకులు మారపాక వెంకటయ్య, మారపాక శ్రీనివాస్, శ్రీధర్, కిషన్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్, మారపాక నాగరా జు, రాజారపు స్వామి, మారపాక యాదయ్య తదిత రులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు జన్మదిన వేడుకలు

◆ తొర్రూర్‌లో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ◆ క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్

తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న



**తొర్రూరు టౌన్ , జనవరి 17 (జనంసాక్షి) :** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణంలో శుక్రవారం రోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న , క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జన్మదిన వేడుకల సందర్భంగా తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అత్యవసర చికిత్స కోసం వచ్చిన రోగులకు తీన్మార్ మల్లన్న పేరు మీద పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, మరియు ఇతర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గాడి పెల్లి యాకన్న మరియు క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్ మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని, ప్రజలకు ధైర్యం ఇచ్చే శక్తిగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు మద్దెల సురేష్, పెద్దవంగర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్, రాయపర్తి మండల అధ్యక్షుడు చెడిపాక సందీప్, రాయపర్తి మండల ఉపాధ్యక్షుడు చెడిపాక గణేష్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి చిలుకాని మహేందర్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజ కవర్గం మహిళ విభాగం అధ్యక్షురాలు గుంటుక నవ్య ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, తీన్మార్ మల్లన్న అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్‌డిఎఫ్ అర్చరి అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు



**పర్వతగిరి,జనవరి 17,(జనంసాక్షి) :**కల్లెడ ఆర్ డి ఎఫ్ అర్చరి అకాడమీ అధ్వర్యంలో 44 వ జూనియర్ జిల్లా స్థాయి పోటీలు జరిగినవి.ఇందులో వరంగల్ జిల్లా నుంచి 50 పోటీ దారులు పాల్గొన్నారు. వీరిలో ఆర్డియఫ్ అకాడమీ నుండి రికర్వ్ విభాగంలో 7 గురు బి గంగరాజు,సి హెచ్ త్రిశూల్, బి భరత్ ,పి అరవింద్,ఏ వెంకటేష్,పి విజయలక్ష్మి,ఎం స్ఫూర్తి ఇండియన్ రౌండ్ కేటగిరీలో 9 మంది బి ఆదర్శ్,బి వినయ్,ఎస్ రామ్ చరణ్,బి మోహన్,బి అశ్విత్,జి అవినాష్,బి మానస,ఏ ప్రసన్న,బి త్రినాయని వీరూ ఎంపిక కావటం జరిగింది. వీరు 19.01.2025 హైదరాబాద్ కొల్లూరులో జరగబోయే జూనియర్ విలువిద్య రాష్ట్ర స్థాయి పోటిలో పాల్గొనబోతున్నారని ప్రిన్సిపాల్ అడెపు జనార్ధన్ తెలిపారు.ఈ అసందర్భంగా కోచ్ రేణు మండల్,వైస్ ప్రిన్సిపాల్ ఎ. రాజు,అధ్యాపక బృందం అభినందనలు తెలుపారు.

# అన్నారం షరీఫ్ దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి, జనవరి 17 (జనంసాక్షి) :**అన్నారం షరీఫ్ యాకూబ్ షావాలి బాబా దర్గా ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ మాజీ ఎంపిటిసిలు షబ్బీర్ ఆలీ, మాడుగుల రాజు మాజీ సర్పంచులు జడల కృష్ణ, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, బండి సంతోష్, బుర్ర యాకయ్య, మనోహర్,పాషా, అన్నారం గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 7న హలో మాదిగ చలో హైదరాబాద్



**నూగూర్ వెంకటాపురం, జనవరి 17,(జనంసాక్షి):** ఈనెల 18న ములుగు జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ సన్నాహక సభకుమంద కృష్ణ మాదిగ హాజరుకానున్నారు. ఈ సభ కోసం ములుగు జిల్లా నూగురు వెంకటాపురం గ్రామాలల్లో ఉన్న మాదిగలను చైతన్య పరుస్తూ ఏకం చేసే పనిలో భాగంగా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్అండ్బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ములుగు జిల్లా ఎంఎస్పి వైస్ ప్రెసిడెంట్ మరియు నూగురు వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పులు" 18 న. ములుగు జిల్లాలో జరగబోయే మాదిగ యువతీ యువకులు అందరూ అత్యధిక సంఖ్యలో హాజరై యొక్క సన్నాహక సభను విజయవంతం చేయాలని కోరారు. వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ ఈ సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి ఘట్టానికి చేరుకున్న క్రమంలో మాదిగ మాదిగేతర కులాల హక్కులు, సమాన వాటా కోసం జరిగే ఆత్మగౌరవ పోరాటానికి ప్రతి మాదిగ బిడ్డ రాజకీయాలకు అతీతంగా కదలి రావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమాల ఎమ్మార్పీఎస్ వెంకటాపురం మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్ మాదిగ,అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ, మాజీ మండల అధ్యక్షులు చెన్నం నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు మల్లికార్జున్ మాదిగ, మల్లేష్ మాదిగ తిప్పనపల్లి రాంబాబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

- **సోమ మల్లారెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



**గోవిందరావుపేట,(జనంసాక్షి)** :ఇందిరమ్మ లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఆర్బాటం చేస్తుందని అన్నారు. వేలాదిమంది నిరుపేదలు ఇండ్లు ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి ఇవ్వాలని అదేవిధంగా అద్దె ఇండ్లలో నివసిస్తున్న వారికి ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంద్రమ్మ కమిటీల పేరుతో అక్రమాలు జరిగే అవకాశం ఉన్నదని ఆరోపించారు. కొంతమంది దళారీలు ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తామని ప్రజలకు మాయమాటలు చెబుతూ పబ్బం గడుపుకోవటం కోసం ప్రయత్నిస్తున్నారని వారి మాటలను ఎవరు నమ్మవద్దని ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దని మల్లారెడ్డి సూచించారు. ఈ సమావే శంలో మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ముమ్మడి ఉపేంద్రచారి, తీగల ఆదిరెడ్డి , గొంది రాజేష్ ,కొటెం కృష్ణారావు, సామ చంద్రారెడ్డి, ఎస్డి అంజాద్, గుండు రామస్వామి, గుండు లేనిన్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, కన్నోజు సదానందం కొలెపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రేషన్ కార్డు ఎంపిక సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- **జిల్లా అదనపు కలెక్టర్**
- **పలు విలువైన సూచనలు చేసిన అధికారులు**



**కాటారం,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం పరిధిలోని కొత్తపెల్లి గ్రామ పంచాయతీలో అధికారులు గ్రామంలో రైతు భరోసా రేషన్ కార్డు ఎంపికపై గ్రా మంలో జరుగుతున్న సర్వే జిల్లా కలెక్టర్ విలువైన సూచనలు పాటించవలసిన నిబంధనలు తెలియపరిచారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా సాగుభూమికి ఇచ్చే ఉద్దేశంతో అధికారులతో సర్వే చేయిం చారు. అలాగే రైతు భరోసా పారదర్శంగా ఉండాలని ప్రభుత్వ భావించి ంది .రేషన్ కార్డులు కూడా అర్హత ఉన్న ప్రతి కుటుంబం కి కార్డు ఇవ్వాలని సూచించారు .రేషన్ కార్డులు పేర్లు చేర్చడం చనిపోయిన వారి తొలగించడం కొత్త కార్డు లేని వారికి ఇవ్వాలని తెలిపారు .ఈ కార్య క్రమంలో మండల ఎంపీడీవో ఎంపీ ఓ వీరస్వామి రెవిన్యూ డిప్యూటీ తాసిల్దార్ వ్యవసాయ శాఖ అధికారి గ్రామ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు .

# గుండం చెరువుపై ఘనంగా దర్గా ఉత్సవాలు

- **ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు**



**వరంగల్ ప్రతినిధి, (జనంసాక్షి)** :వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గుండం చెరువు కట్టపై ఉన్న సయ్యద్ యాకుబ్ షా వలీ బాబా దర్గా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరుగగ ఎస్సై నిలోజు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దర్గా ఉత్సవాలలో డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకుడు ఖాదీమ్ షేక్ జబ్బార్ సారధ్యంలో గురువారం రాత్రి గంధం వేడుకలు జరగగా, శుక్రవారం దీపారాధన, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహీం, ఫారుక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకున్న దీప్తి జీవాంజి

- **శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**



**వరంగల్ ఈస్ట్, జనవరి 17 (జనంసాక్షి)** :రాష్ట్రపతి భవన్లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజికి హృదయపూర్వక శుభాకాంక్షలు అభిన ందనలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగ రాజు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ నాటి నుంచి గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవిస్తూ అలాగే మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే నాగరాజు గుర్తుచేశారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, జనవరి 17(జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షులు లక్క రాజు తల్లి కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహంపై కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమార స్వామి, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, కుండె కుమార స్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, మెంతుల రమేష్, తోట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# అయినవోలు దేవాలయ హుండీ లెక్కింపు

- **మొత్తం 85 లక్షల 33 వేల 369 రూపాయలు ఆదాయం**



**వరంగల్ ఈస్ట్, జనవరి 17 (జనంసాక్షి) :** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కించడం జరిగినది. హుండీ ఆదాయం తేది.16.10.2024 నుండి 16.01.2025 వరకు 91 రోజులకు రూ. 31,59,335/- వచ్చినది. వివిధ అర్జీత సేవ టిక్కెట్ల ద్వారా రూ.53,74,034 ఆదాయం సమకూరింది. మొత్తం రూ. 85,33,369 ఆదాయం వచ్చినది. హుండీలో వచ్చిన మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగింది. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి రమేష్ రాజుకుమార్, ఐనవోలు మండల ఆర్.ఐ ఆర్.సంధ్య,అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన పోగుల సారంగపాణి



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 17, (జనంసాక్షి) :** మండలంలోని చాగల్ గ్రామంలో మారేడుపాక వేణు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్య క్షుడు, జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్య క్షుడు పోగుల సారంగపాణి శుక్రవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిం చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చేపూరి కుమార్, చేపూరి ప్రభాకర్, ఐలపాక శ్రీనివాస్, మాదిరెడ్డి రాఘవరెడ్డి, సత్తు రవి, మారేడుపాక రమేష్ చారి, భాస్కుల సుధాకర్, రాజేష్ తదితరులుపాల్గొన్నారు.మండలంలోని చాగల్ గ్రామంలో మరణించినటువంటి మారేడుపాక వేణు భౌతికకా యాన్ని స్వాగత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, యూతు సభ్యులు శుక్రవారం రోజున మృతుడి కుటుం బ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేసి, అంత్యక్రియలకు గాను స్వాగత్ యూత్ తరఫున 12700 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

# కొలుగూరి రాజును మంత్రి పొన్నం పరామర్శ



**భీమదేవరపల్లి,(జనంసాక్షి)** :కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు కాలు నొప్పితో బాధపడుతుండగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శుక్రవారం రాత్రి మండలంలోని ములుకనూర్లోని రాజు ఇంటికి చేరుకొని ఆయన ని పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు చిట్టెంపెల్లి ఐలయ్య, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఆదర్ రవి, నరేందర్ రాజు. వరుణ్ శ్రీకాంత్ కిషోర్, శ్రావణ్ తదితరులున్నారు.

## యువత మత్తు గంజాయి వైపు కాకుండా క్రీడల పై నైపుణ్యాన్ని పెంచుకోవాలి

◆ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం

**ఖానాపూర్ రూరల్ 17 జనవరి (జనంసాక్షి):** యువత మత్తు గంజాయి వంటి వైపు వెల్లకుండా క్రీడల పై నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. ఖానాపూర్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 11వ తేదీ నుండి జరుగుతున్నటువంటి ఖానాపూర్ ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఖానాపూర్ పట్టణ యువతలో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని బయటకు తేవడానికి ప్రతి సంవత్సరం ఖానాపూర్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నారని సెలవులలో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువత గంజాయి చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలను ఖానాపూర్ ప్రీమియం లీగ్ సీజన్ 3ని నిర్వహించిన మేనేజ్మెంట్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లు



మొదటి బహుమతి పవర్ పాంథర్స్ రెండోవ బహుమతి చిరుత టీం గెలుపొందాయని మొదటి బహుమతి 15 వేల రూపాయలను అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ పరిమి సురేష్, నాయకులు అంకం మహేందర్, అడ్వకేట్ మట్టేరి రాజశేఖర్, తోట సుమిత్, డాక్టర్ కిరణ్ కుమార్, సలీం ఖాన్, శరత్, ప్రకాష్ గౌడ్, క్రీడాకారులు యువకులు నాయకులు మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి

**బోథ్ జనవరి 17(జనంసాక్షి) :** బోథ్‌లో ఇటీవల రెండు రోజుల క్రితం నిర్వహించిన సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి జర్నలిస్టులను ఉద్దేశించి కించపరిచే వాక్యాలు చేశారు. జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తన వ్యాఖ్యలను ఎవరికైనా బాధ కలిగిస్తే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నామని, క్షమాపణ చెబుతున్నామని పేర్కొన్నారు. జర్నలిస్టులు అంటే తమకు ఎంతో గౌరవం ఉందన్నారు.

## ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

◆ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ టి సుజాత

**నస్పూర్, జనవరి 17, (జనంసాక్షి):** నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) శ్రీరాంపూర్‌లో ఈనెల 20వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా (పిఎంఎన్ఎఎం)ను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు కంపెనీలలో ఖాళీలను భర్తీ చేయడానికి అప్రెంటిస్ షిప్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, వెల్డర్, టర్నర్, మెషినిస్ట్, కోపా ట్రేడ్స్ లలో అర్హత కలిగిన అభ్యర్థులు www.apprenticeshipindia.gov.inలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అప్రెంటిస్ షిప్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ఎస్ఎస్సి మెమో, క్యాస్ట్, ఐటిఐ, బయోడేటా ఫామ్, అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ పత్రమును తీసుకొని రాగలరని తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

◆ నలుగురిపై కేసు నమోదు ◆ ఎక్సైజ్ ఎస్సై రబ్బాని



**చిట్యాల, జనవరి 17 (జనంసాక్షి) :** గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రబ్బాని, చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఒడితల శివారు లక్ష్మీపురం, పాసిగడ్డ తండాలోని నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. కాగా వారి వద్ద పది లీటర్ల నాటు సారాయి, 35 కేజీల చక్కెర, నాలుగు కేజీల పట్టిక స్వాధీనం చేసుకుని 1800 లీటర్ల పానకమును ధ్వంసం చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రబ్బాని, శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్షకు అన్ని ఏర్పాట్లు

**భూపాలపల్లి, జనవరి 17 (జనంసాక్షి):** జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 18.01.2025 ఉదయం 11.30 గంటలకు 80 మంది విద్యార్థుల అడ్మిషన్ కోసం నిర్వహించేందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి పూర్ణిమ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం పూర్వపు వరంగల్ నుండి 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్త్ ఉంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసునట్లు ఆమె తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేయడానికి జిల్లా అధికారులను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు.

## పురుగుల మందు త్రాగి యువకుడు మృతి

**నూగూర్ వెంకటాపురం, జనవరి17 (జనంసాక్షి) :** పురుగుల మందు తాగి యువకుడి మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకుల వివరాల ప్రకారం. వెంకటాపురం మండలంలోని శివాలయం వీధి చెందిన పానేం నవ సందీప్ (20) అనే యువకుడు తన వ్యక్తి గత కారణంగా పురుగుల మందు త్రాగి మృతి చెందారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి తన ఇంటి నుండి తల్లిదండ్రులకు తెలియకుండా క్రిమి సంహారిణి సేవించాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్ళారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం తరలించాగా మృతి చెందాడు. పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి రావు తెలిపారు.

## సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ను ఆవిష్కరించిన వేం నరేందర్ రెడ్డి

**వరంగల్ ఈస్ట్, జనవరి 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి చే సోషల్ జస్టిస్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘ వెంకట్రామ్యం అధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాష్ట్ర సలహాదారుడు కొమ్మినేని భూపాల్ రావు మరియు వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోషల్ జస్టిస్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక న్యాయమే అని దానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన చేయడం జరిగిందని అన్ని వర్గాలకు సమాన న్యాయం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ.. సోషల్ జస్టిస్ ఫోరం అనేది సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేందుకు సమానత్వం, మానవ హక్కులు, ప్రజాస్వామ్యం వంటి విలువలను



ప్రస్తుత చేసి, వివిధ సామాజిక వర్గాల మానసిక, ఆర్థిక, శారీరక సంక్షేమం కోసం పనిచేస్తున్న ఒక సమూహం. ఈ ఫోరంను అనేక సామాజిక వర్గాలు, వృత్తి సంఘాలు, ఉద్యమాలు, ప్రజా వ్యక్తులు, మానవ హక్కుల కార్యకర్తలు ఇతర ఇనిస్టిట్యూషన్లు కలిపి పని చేస్తు న్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్, జిల్లా సలహాదారుడు సుధాకర్ మరియు రాష్ట్ర నాయకులు న్యాయవాది నరేందర్, కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మారపాక రవి

**స్టేషన్ ఘన్పూర్, జనవరి 17 , (జనంసాక్షి) :** తాటికొండ గ్రామ నివాసి అయిన వేనుముద్దుల వెంకట్రాంరెడ్డి హనంకొండ లోని సుబేదారిలో గల టీచర్స్ కాలనీలో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, జనగామ జిల్లా జెడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి శుక్రవా రం రోజున హనుమకొండలోని వెంకట్రాంరెడ్డి నివాసాని కి వెళ్లి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పిం చారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి మార పాక రవి, వేణుముద్దల యాదవ రెడ్డి, వేణుముద్దల సత్యనారాయణ రెడ్డి, అడ్వకేట్ లు వేణుముద్దుల మల్లారెడ్డి, వేణుముద్దుల రమేష్ రెడ్డి, రిటైర్డ్ విద్యుత్ అధికారి వేణుముద్దుల సంజీవరెడ్డి, మాజీఉపసర్పంచ్ మారపాక రాములు, మారపాక వెంకటయ్య, మారపాక శ్రీనివాస్, శ్రీధర్, కిషన్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్, మారపాక నాగరాజు, రాజారపు స్వామి, మారపాక యాదయ్య తదిత రులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం


**సారంగాపూర్, (జనంసాక్షి) :** సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. గాడి లక్ష్మి, చిన్న అమ్మాయి తమ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్



వల్ల మంటలు చెలరేగాయి. ఇంట్లో నుంచి దట్టమైన పొగలు వస్తుండడంతో స్థానికులు గమనించి వెంటనే తలుపులు పగలగొట్టి నీళ్లతో ఆర్పివేశారు. ఈప్రమాదంలో ఇంట్లోనే కూలర్, టీవీ, ఫ్యాన్, దుస్తులు, నిత్యావసరాలు కాలి బూడిదయ్యాయి. కొంతవరకు ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## పకడ్బందీగా రైతు భరోసా సర్వే

**నెరడిగొండ, (జనంసాక్షి):** రైతు భరోసా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి ఎంపిఓ లక్ష్మన్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని కిష్టాపూర్



గ్రామంలో మండల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా రైతు భరోసా సర్వేలో అర్హులైన లబ్ధిదారులకు గుర్తించుటకై ప్రతి ఇంటింటికి వెళ్లి నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏఈఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వేర్ మిషన్ భగీరథ ఏఈ లు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి)** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల రాష్ట్ర ప్రజలను జాగృతం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీయస్ జేయు) రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ



కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర పౌర సమాచార మరియు రెవెన్యూ శాఖ మంత్రి మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.